# పే నేమ్ ఈజ్ వుమన్

పాతినేని వెంకట నరసింహారావు



శ్రీమతి వేడికాఫీతెచ్చి ముందుపెట్టింది.

క్షమించాలి. అదేం ఘనకార్యం కాదనీ, ప్రతి శ్రీమతీ కాకపోయినా మెజారిటీ శ్రీమతులు నిత్యం చేస్తున్న సామాన్యమైన సేవని సవినయంగా మనవి చేసుకుంటున్నాను. పాత చింతకాయ పచ్చడితో పాఠకుల్ని బోర్‌కొట్టించడం నా అభిమతం కాదని మరోసారి విన్నవించుకుంటున్నాను.

అప్పుడే వచ్చిన న్యూస్‌పేపరు ఎదురుగ్గా వుంది. ప్రాణం లేచొచ్చింది. వార్తలు గరమ్ గరమ్‌గా వున్నవి.

'కలకత్తాలో పట్టపగలు ఇద్దరు పోలీసు ఆఫీసర్ల హత్య...'

'మెడికల్‌సీట్ల విషయంలో అప్పీలుకు అనుమతి నిరాకరణ' హైకోర్టు తీర్పు.

'ఫిలిప్పీన్స్‌లో తుఫానువల్ల వెయ్యి మంది మరణం.'

'రాజభరణాల రద్దు చెల్లనేరదని పల్కీవాలా వాదం'

వస్తై రా...వస్తై రా...

నా బుర్ర వేడెక్కిపోయింది. సమయం గుర్తు చేస్తూ గడియారం ఆరుకొట్టింది. ఉలిక్కిపడ్డాను. గంటకు పైగా పేపరు పఠనంలో మునిగిపోయానన్నమాట.

వంటింట్లో చప్పుళ్లు లయబద్ధంగా వినిపిస్తున్నవి. తీవ్రత చూస్తే శ్రీమతి కోపం తారాపథం అందుకున్నట్లుగా వుంది. ఆవిడ స్వగతం నా అనుమానాల్ని ధ్రువపరచింది.

'తప్పు వాది! మంగాకర్ర్ని నిందించి ఏం ప్రయోజనం?' ఇత్తడి పళ్లెం క్రింద పడి ఖంగున శబ్దం చేసింది.

'అయినా నే నెవర్నిగనుక? జీతం బత్తెం లేని నౌకర్ని'

స్టీలుగిన్నె దబ్బున క్రిందపడిన శబ్దం.

ఇహ నేం? నావల్ల ఏదో అపరాధం జరిగిపోయింది. అనుమానం లేదు. ఏమిటిచెప్మా? ఆఫీసునుండి రాగానే చిరునవ్వుతో కాఫీ అందించిన శ్రీమతి ఇంతలోనే కాళీరూపం ధరించిందేమిటి? నాకేమీ అర్థంకాలేదు.

క్షణ క్షణముల్ జవరాండ్ర చిత్తముల్...

టవల్ తీసుకుని బాత్‌రూమ్‌లోకి నడిచాను. చల్లటినీళ్లతో బుర్ర తడిపేశాను. ప్రాణం హాయనిపించింది.

చటుక్కున గుర్తొచ్చింది.

ఇంటికి రాగానే పేపరు పఠనంలో మునిగిపోవడం తప్పుగాదూ?

మునిగితే మునిగాను. శ్రీమతి చెప్పింది ఎటెంటివ్‌గా వినకపోవడం నేరంకాదూ?

అది చాలదన్నట్లు ఆవిడ ఎన్‌క్వయిరీస్‌కి 'అవును' అనవలసినచోట 'కాదు' అనడం, 'కాదు' అనవలసినచోట 'అవును' అనడం ఘోరమైన తప్పు.

ఇదీ శ్రీమతి ధూం ... ధాం ... లకు కారణం.

అదేం దురదృష్టమో గాని, నేను ఆఫీసునుండి యింటికి చేరుకోవడమూ, పేపరుకుర్రాడు తపుక్కున పేపరు విసిరేసిపోవడమూ, ఇంచుమించు ఒకే సమయంలో జరుగుతవి. నేనుంటున్న వూళ్లో సాయంత్రానికిగాని పేపరు రాదు.

'ప్రపంచాన్ని మరచి చదివేంతటి మత్తు పేపర్లో ఏముంటుందో?' శ్రీమతికి ఇప్పటికీ, ఎప్పటికీ అర్థంకాని విషయం. ఆవిడ దృష్టిలో పేపర్ని 'యిలా' చూసి 'అలా' పారెయ్యాలి.

'పేపరు చదవటం ఒక్క దండగవ్యాపకం' అని ఆవిడ అచంచలమైన అభిప్రాయాల్లో ఒకటి.


అయినా పేపరు తిరగేస్తూనే వుంటుంది. నేను పేపరు చదవాలనుకునే సమయంలోనే ఆవిడకీ కావాలి. కేవలం వాదంకోసం కాకపోతే మరేమిటి? నాకు గొప్ప చిరచిరగా వుంటుంది.

'ఈ బిన్నీ చీర చూడండి ఎంత బావుందో?' పేపర్లో చూపిస్తూ. 'ఫండా

'ఆంధ్రసచిత్ర వారపత్రిక'లో ప్రచురణకు ఇండియన్ ఇంక్‌తో వేసిన కార్టూనులు మాత్రమే పంపాలి. సాధారణంగా 4″ × 2″, 4″ × 4″ చిత్రాలు పత్రికలో పడుతూ ఉంటాయి. సం॥

35సం॥ అనుభవం
నరి బీజము బుడ్డలు బీజకుట్టు
మొదలగు వ్యాధులకు ఆపరేషన్
లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును
వివరములకు: రె అండ్ కో ఆసుపత్రి
గౌలిగూడ సిటీ బస్ డిపో ఎదుట,
ధామ్ మందిర్ రోడ్, హైదరాబాద్-12 ఆ.ప్ర.
ఆఫీస్ ఫోన్: 42970 ఇంటి ఫోన్: 38544.

మీ సంసార సుఖ సంతోషాలకు
సోనిసిక్




ప్రముఖ వైద్యులచే ప్రఖ్యాతింపబడుచున్న దివ్యౌషధములు
వివరములు ఉచితం సలహా
శ్రీ నాగార్జున మూలికా పీఠం,
రామాలయం వీధి, రైల్వే స్టేషన్ వద్ద,
తెనాలి—2.

# దైనేమ్ ఈజ్ వుమన్

...లంగా వుంది' అని మనసులో అనుకుని పైకి మర్యాదకోసం 'బావుంది' అంటాను.

'ప్రెషర్ కుక్కర్లోకి, ఇడ్లీగిన్నె లోనూ న్నాయండీ. ఇలా చూడండి' లేని వుత్సాహం తెచ్చుకుని చూస్తాను.

'ఏవండీ! కొంచెం వినిగర్ తెచ్చి పెడుదురూ!' వంటకాల శీర్షికతో నామీద ప్రయోగాలు.

ఒక్కొక్కసారి నా సహనం దెబ్బ తింటుంది, ఎంతకని సర్దుకుపోవడం? అలాటప్పుడు యుద్ధం జరగడం తథ్యం. అలాంటి అనేక యుద్ధాల తరువాత నా శ్రీమతి తేల్చిందేమిటంటే;

నాకు హృదయంలేదని!

'పెట్టంత మనిషిని అందులోనూ తన లాంటి దాన్ని ఎదురుగా పెట్టుకుని ముష్టి పేపరుకోసం తనను నిర్లక్ష్యం చేసేంత టేస్ట్‌లేని మనిషినని.'

మధ్యనే మరింత విచిత్రమయిన ధోరణి బయటపడింది. ఒకరోజున పేపరు నామీద విసిరికొడుతూ 'ఇదిగో మీ ముద్దుల పెళ్ళాం' అంది. నాకు నవ్వొచ్చింది. ఆవిణ్ని మరింత వుడికిద్దామని పేపర్ని గట్టిగా ముద్దుపెట్టుకున్నాను.

'సిగ్గులేకపోతే సరి'

నిజంగా పేపరు చదివితే ఎంత రిలీఫ్? రోజంతా ఆఫీసులో గొడ్డుచాకిరీ చేశాక అంతమాత్రం రిక్రియేషన్ లేకపోతే మనిషి పిచ్చెత్తిపోడూ? కొంచెం బ్లంట్‌గా చెప్పాలొస్తోందిగాని నిజంగా పేపరిచ్చే ఆనందం ఎందరు పెళ్ళాలు మొగుళ్ళకివ్వగలుగుతున్నారు? గుండెలమీద చెయ్యి వేసుకుని చెప్పమనండి? చూద్దాం!

అందుకే శ్రీమతి పేపర్ని నా ముద్దుల పెళ్ళాం అనడం నాకు కొంచెం సరదాగానే వుంది. ఒకరోజున చిన్నవాదంతో నా సరదా కాస్తా బైటకి వెళ్ళగక్కేశాను. 'అయితే అయిందిలెమ్మా!' అన్నాను విసురుగా. నేనలా అనకుండా వుండాల్సింది. శ్రీమతి చాలా సీరియస్‌గా తీసుకుంది. నిజంగా నాకు మరో పెళ్ళాం వున్నట్టూ, ఆ శూర్పణఖ నన్ను వశంచేసుకుని తనకన్యాయం చేస్తున్నట్టూ ఫీలయి తన అక్కసంతా పేపరుమీద వెళ్ళగక్కడం మొదలుపెట్టింది. వీలయినప్పుడల్లా పేపర్ని దుమ్మెత్తిపోస్తోంది.

అసలే నాది జాలిగుండె. అన్యాయంగా ఇన్ని నిందలు భరిస్తున్న పేపర్లకు నా సానుభూతి తప్ప మరేం చూపగలను?

మొత్తంమీద ఇంత చిన్నవిషయం మా యిద్దరిమధ్యా కలహకారణం కావడం అర్థం లేదనిపించింది. అసలు నేను సబబయిన మనిషినని నా నమ్మకం. అందుకే ఒక చిన్న విషయంమీద భార్యను దుఃఖపెట్టడం ఏమంత విజ్ఞత? ఏదో ఆడవాళ్ళ మొండితనం కొద్దీ కొన్ని విషయాల్లో పట్టుదల చూపడం సహజం. అలాటిది నేను సర్దుకుపోతేపోయె, సంసారం అంటే ఎప్పుడూ సర్దుబాట్లు అవసరం. పట్టువిడుపుగా వుండాలి. బాత్‌రూమ్‌నుండి 'యురేకా' అంటూ బయటపడ్డాను. మనసు తేలికపడింది. పేపరు మూలంగా మా యిద్దరి మధ్యా కలతలు రాకుండా చూసుకోవాలి. ఆ బాధ్యత నాదే. శ్రీమతిమీద జాలివల్ల కానీండి, మరేకారణం అయినా కారణం కానీయండి నేను స్వార్థంగా సరెండర్ కావడానికి సిద్ధపడ్డాను. శ్రీమతి పేపరు తిరగేస్తోంది సీరియస్‌గా.

'ఈరోజు శనివారం కాదూ?' అన్నాను మాట కలుపుదామని. శనివారం అని నాకు తెలుసు.

'ఏమో' అంది తుంచేస్తూ.

'రాత్రికేం టిఫిను చేశావు?' ఆవిడ శనివారం రాత్రిళ్ళు భోజనం చెయ్యదు. నాకలాటి పిచ్చి నమ్మకాల్లేవు.

'ఆఁ నా తిండి సంగతెవరికి పట్టింది లెద్దురూ?'

ఈ ధోరణిలో వుండగానే రాకెట్‌లా నా ప్రతిపాదన విసిరేద్దామనిపించింది. అప్పుడుగాని ఎఫెక్టివ్‌గా వుండదు.

'ఒకమాట చెప్పనా?'

'చెప్పండి'

'రేపట్నించీ పేపరు మానివేద్దామను. ఏమంటావు?'

శ్రీమతి ఆశ్చర్య చకితురాలయింది. ఇంత పేపరుపిచ్చిగాణ్ణి ఇంత తేలిగ్గా వదిలేస్తున్నానంటే నమ్మకం కలిగినట్లు లేదు.

'నిజంగా?'


'ముమ్మాటికీ'

నకిలీలను చూచి మోసపోవద్దు
యిప్పుడు కొత్త ఆకుపచ్చ డబ్బాలో వచ్చుచున్నది.
కండ్ల అందమునకు ఆరోగ్యమునకు



దర్బార్ కాజల్ (కాటుక)
(రిజిష్టర్డు)
తయారు చేయువారు: రాంబీర్ కంపెనీ, బొంబాయి - 4.
ఏజంట్లు: శ్రీ వెంకటేశ్వర ట్రేడ్ ఏజన్సీస్,
వందిపాటి వారి వీధి, విజయవాడ—1. ఫోన్ నెం: 7162

# గాయాలా!
# వెంటనే, వేయండి బర్నాల్
## చల్లని, చమ్మని మందు!





చల్లని చమ్మని బర్నాల్ కాలిన గాయాలు, కోతలు, పగుళ్ళకు, కురుపులకు మరియు గాయాలకు సర్వ ప్రయోజనకారియైన మందు. బర్నాల్ త్వరగా నయంచేసి, సూక్ష్మ క్రిములను సంపూర్ణంగా నిర్మూలిస్తుంది. బర్నాల్ మంట పెట్టదు. అది చల్లగా, చమ్మగా ఉంటుంది...పగిలిన చర్మాన్ని సరిచేయడంలో ప్రకృతికి తోడ్పడుతుంది.
బర్నాల్ 40 సంవత్సరాలకు పైగా అసంఖ్యాక గృహాలలో విశ్వసనీయమైన నివారిణి.
బూట్స్ ప్యూర్ డ్రగ్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్

# దైనేమ్ ఈజ్ వుమన్

'ఎందుకు స్వామీ అంత త్యాగం? పెళ్ళాన్ని మరచిపోయేంత పిచ్చి వద్దన్నాను గాని...'

'మరిక అడ్డుచెప్పకు. నా నిరయం తిరుగు లేనిది. మనిద్దరి మధ్యా కలహకారణంగా వుంటున్నదాన్ని నేను క్షమించలేను'

కొంచెం ఉద్రేకంగానే అన్నాను. నా ముఖంలోని సిన్సియారిటీ చూసి గాబోలు...

'మీ యిష్టం' అంది.

* * *

నా జీవితంలో ఇంత దరిద్రగొట్టు నిర్ణయం మరొకటి చెయ్యలేను. ఏదో క్షణికోద్రేకంలో శ్రీమతిని ప్లీజ్ చేద్దామని అలా లొంగిపోయ్యాను గాని నిజంగా పేపరు చూడకుండా వుండటం నా తరమా?

సాయంత్రం అయేసరికి మనసంతా చిందర వందరగా వుండేది. ప్రపంచం ఏమయిపోతోందో?

'కలకత్తాలో నక్సలైట్ గొడవెలా గుందో?'

'మెడికల్ సీట్ల విషయం సుప్రీం కోర్టులో ఏమయిందో?'

'రాజభరణాల రద్దు సంగతి?...'

ఛీ... ఛీ... నా దురదృష్టాన్ని తిట్టుకున్నాను. జీవితంలో ఏదో విలువైన వస్తువుని పోగొట్టుకున్నట్టుగా వుంది. ఇంట్లో హాయిగా వాలుకుర్చీలో కూర్చుని పేపరు చదువుకోవడం ఫండమెంటల్ రైట్స్‌లో ఒకటి. రాజ్యాంగం ఇచ్చిన ఆ హక్కుని నా చేజేతులా పోగొట్టుకుని యిప్పుడు విలపిస్తే యేం లాభం? నా అసమర్థతకు నేనే బాధ్యుణ్ణి.

సంసారంలో కలతలు లేకుండా వుండే నిమిత్తం నేను చేసిన త్యాగం నిష్ఫలమైపోయింది. రోజూ ఆఫీసునుండి వుసూరుమంటూ రావడం మూడ్ సరిగా వుండకపోవడం మామూలయి పోయింది. శ్రీమతి నన్నుత్సాహ పరచడాని కనేక ప్రయత్నాలు చేసింది.

'అలా గున్నారేం?'

'అబ్బే! ఏం లేదే?'

'ఏం లేక పోవడమేమిటి? చూడండి ఎంత నీరసంగా కనిపిస్తున్నారో!'

నాకు నిజంగానే నీరసం ముంచు

కొచ్చేది. నేను మౌనంగా వుండిపోవడం మామూలయి పోయింది. ఈ మార్పంతా ముష్టి పేపరు కోసమని శ్రీమతికి తట్టదు.

వారంరోజులు భారంగా గడిచినవి. ఒక రోజున చటుక్కున బ్రహ్మాండమైన ఐడియా వచ్చింది. పట్టుదలకోసం ఇంటికి పేపరు తెప్పించుకోగూడదు. సరే! లైబ్రరీలో చదవొచ్చునుగా?

ఆఫీసు మూయగానే లైబ్రరీకి పరుగెత్తాను. బంట్రోతు అప్పుడే తలుపులు తెరుస్తున్నాడు. రీడింగ్‌రూమ్‌లో అడుగు పెట్టాను. అబ్బ! ఎంతదృష్టం? ఎన్ని పేపర్లు? నా పేపరుకోసం కళ్ళు గాలించాయి. పేపర్ల వరసలో మధ్యన హుందాగా వుంది. ప్రాణం లేచొచ్చింది. పెరపెర లాడే ఇస్త్రీ చీరకట్టుకున్న అందమైన స్త్రీలా వుంది.

ఆప్యాయంగా చేతిలోకి తీసుకుని గుండెలకు హత్తుకున్నాను.

ఆత్రంగా వార్తలన్నీ చదివాను. హమ్మయ్య!

ప్రపంచం ఏమీ అయిపోలేదు. వారం రోజుల క్రితం ఎలాగుందో ఇంచుమించు ఈరోజూ అలాగే వుంది.

అవే సమస్యలు అంతులేని సమస్యలు. వుత్సాహంగా ఈల వేసుకుంటూ ఇంటికెళ్ళాను.

ఈ ఏర్పాటు చాలబాగా నప్పింది. ఒక్క దెబ్బకి మూడు పనులు. అటు నా బింకమూ నెగ్గింది, ఇటు నాకోరికా తీరింది, అటు శ్రీమతితో తగూ తప్పింది.

రోజూ వొకగంట ఆలస్యంగా యింటికి చేరుకుంటున్నాను. శ్రీమతి అట్టే పట్టించుకోవడం లేదు. ఆఫీసులో పనెక్కువగా వుందనీ, ఎవడో స్నేహితుడు కనిపించి ఆలస్యమయిందనీ తేలిగ్గా టోకేస్తుండే వాణ్ణి. అబద్ధాలు చెప్పి నమ్మించడం ఎంతతేలికో నాకర్థమయింది. ఏం చేస్తాం మరి? కుంచంతో మామూలుగా కొలవడం వీలుకాకపోతే తలక్రిందులుగానైనా కొలవ మన్నాడు గ్రేట్ గిరీశం. అదే శరణ్యం.

మొత్తంమీద సంసారం హాయిగా సాగిపోతోంది.

అసలు భార్యాభర్తల మధ్య అంకురించే చిన్నచిన్న సమస్యల్ని కొంచెం తెలివుపయోగిస్తే ఎంత సున్నితంగా పరిష్కరించుకోవచ్చు? నాలో కాన్ఫిడెన్స్ పెరిగింది. శ్రీమతి ఈ మార్పుని గుర్తించింది.


'చూడండి! ఇప్పుడెంత హాయిగా వుంటోందో?'

'ఎందుకనో?'

'ఎందుకేమిటి? ఇదివర్లో పేపర్లో మునిగిపోయి ఉలుకూ పలుకూ వుండేవారు గారు. ఎప్పుడూ కొంపలు మునిగిపోతున్నట్టు ముటముట లాడుతూ వుండేవారు. ఇప్పుడు పీడా విరగడైపోయింది.'

'అవును సుమా!'

'అందుకే ఆడదానిమాట విన్నవాళ్ళు చెడిపోరు.'


(సుప్రీం కోర్టు తీర్పు ననుసరించి నడుపబడుచున్న సాహిత్య పోటీ) సాహిత్య పోటీ నెం. 9

ముగింపు తేదీ 7-4-71. కీ సొల్యూషన్ 15-4-71 [ఆంధ్రపత్రిక, జ్యోతి డైలీలలో]

ఎంట్రీ రుసుము రు. 1/- 6 ఎంట్రీలు రు. 5/- 12 ఎంట్రీలు రు. 9/-

**ఆధారములు:** 1] ఏ వ్యాపారానికైనా — ప్రధానం. [అనుభవం / డబ్బు]
2] కష్టస్థితిలో వున్నవారికి ముఖ్యంగా కావలసింది ఇతరుల —. [సహాయం / సానుభూతి]
3] — హృదయంలో ఉన్న ప్రేమను పైకి వ్యక్తం చేయకుండా ఉండడం కష్టం. [మగువ / స్త్రీ]
4] — తప్పు కాదనగలవా! [జూదం / దొంగతనం]
5] సమాజంలో గౌరవంగా బ్రతకాలంటే ముందు—కావాలి. [నిజాయితీ/వేషం]
6] హృదయానికి హృదయానికి మధ్య నున్న సంబంధం నిర్వచించటం —. [అసాధ్యం / కష్టం]
7] కలియుగవైకుంఠ—సంకీర్తన ఎంతఘనంగా చేస్తున్నాడు [వాసుని/ధాముని]
8] అందరికి దర్శనమిస్తాడు కరుణాళువు—. [శ్రీనివాసుడు/వెంకటేశ్వరుడు]
9] మన — ఎంతో గొప్పది [మతం / దేశం]
10] — లేకపోతే రాజ్యమెట్లా నడుస్తుంది! [మంత్రి / రాజు]
11] కష్టాలు —. [కలకాలం వుండవు / చెప్పి రావు]
12] లోకంలో కొన్ని — పనులు చేసి కూడా కొందరు అభివృద్ధిలోకి వస్తారు [కాని / చెడ్డ]
13] విపరీతమైన ఆవేశం —కంటె మెరుగైందేమీకాదు. [ఉన్మాదం / పిచ్చి]
14] — వున్నవాడు అక్రమాలు చెయ్యలేడు. [పాపభీతి / ఆత్మబలం]

**నిబంధనలు:** 1. తెల్లకాగితముపై పదములువ్రాసి M.O.రశీదు లేదా క్రాసుచేయని I.P.O.గాని జతపర్చిపంపవలెను. 2. ఒకరు ఎన్నిఎంట్రీలైనా పంపవచ్చును అందరికంటె ఎక్కువ ఎంట్రీలు పంపినవారికి రు. 500/— బహుమతి ఇవ్వబడును. 3. ఒకరికంటె ఎక్కువ విజేతలున్న బహుమతి మొత్తం సమానముగా పంచబడును. 4. మేనేజిమెంటు వారిదే తుది నిర్ణయం. వివాదములు తణుకు కోర్టులో పరిష్కరించాలి. 5. రచయిత(త్రి) వాడిన పదమే సరియైనది. 6. ఆక్షేపణలు ఉన్నచో ఫలితములు పడిన 10రోజులలో రు.10/-లు పంపుతూ మాకు తెలియపర్చాలి. ఆక్షేపణలు నిజముకానిచో రు. 10 కోల్పోవుదురు. 7. ముగింపు తేదీ నాడు కూడా ఎక్స్‌ప్రెస్ డెలివరీలో ఎంట్రీలు పంపవచ్చును. 8. విజేతలు రిన్యూ, తదుపరి ఎంట్రీ ఫారాలకు తమ అడ్రసు వ్రాసిన పోస్టలు కవరు జతపర్చి పంపవలెను. 9. మీ ఎంట్రీలు, మనియార్డర్లు క్రింది అడ్రసుకు పంపండి.

వినోదా ట్రేడర్సు, (గవర్నమెంటు రిజిష్టర్డు నెం. 51), తణుకు, ప॥ గో॥ జిల్లా.

# దైనేమ్ ఈజ్ వుమన్

ఇలా వుండగా ఒక నాలుగురోజుల పాటు ఫ్లూజ్వరం వచ్చే అదృష్టం కలిగింది నాకు. అదృష్టం అని ఎందుకన్నా నంటే అసలు నాకు చిన్న చిన్న రుగ్మతలెప్పుడూ రావు గట్టిపిండాన్ని. అందుకే జ్వరంవచ్చిన వాళ్ళనుచూసి అసూయపడుతుంటాను. హాయిగా ఇంట్లో కూర్చుని మామూలుగా నను కూడ వి సపర్యలన్నీ చేయించుకోవచ్చు.

పేపరుకోసం కొంచెం ఇబ్బంది ఫీలయ్యాను. అయినా ఫరవాలే దనిపించింది. నయమవగానే వెళ్ళి పాత పేపర్లన్నీ చదివెయ్యొచ్చు. జ్వరంతో వున్నప్పుడైనా పేపరు తెప్పిస్తుందని ఆశపడ్డాను. నోరు విడిచి అడిగినా లాభం లేకపోయింది.

'హానిద్దురా! నే నెదురుగా కూర్చుని కబుర్లు చెబుతాగా?' అంది శ్రీమతి.

తనేమైనా రాయిటర్సా, పి. టి. ఐయా, ఆలిండియా రేడియోనా? వార్తలందించడానికి. నేను నోరు మూసుకుని వూరుకున్నాను.

రెండునెలలు గడిచాయి. ఒక ఆదివారం తీరిగ్గా ఇంట్లో కూర్చుని శ్రీమతికి వంటలో సాయం చేస్తున్నాను.

'అమ్మా! పాత పేపర్లు వేస్తారా?' బయట అరుపు.

'ఉండబ్బీ! వుండు' అంటూ వెళ్ళి పాతపేపర్ల కట్టని అతనిముందు వేసింది.

'ఉండు. మా తక్కెడ, రాళ్ళూ తెస్తాను నిమ్మల్ని నమ్మగూడదు.' అంటూ లోపలికి వెళ్ళింది. అమ్ముతున్నది పాతపేపర్లు. అందులోకూడా అంత ఆప్యాయమైన బేరం. కుతూహలంతో వరండాలోకొచ్చాను శ్రీమతి బేరం టెక్నిక్ పరిశీలించడానికి.

పేపర్లదొంతర నీట్‌గా వుంది. అట్టే నలిగినట్లుగా కూడా లేవు అయినా అసలు పేపరు తెప్పించడం మానివేసి చాలరోజు లయిందిగా? ఇన్ని పేపర్లెక్కడివి?

పైనున్న పేపర్లు తీశాను.

నిన్నటిది...మొన్నటిది ... అటు మొన్నటిది...ఆ క్రితంరోజుది వరుసగా పేపర్లన్నీ వున్నవి. నా కాశ్చర్యం వేసింది.

'మీరెందుకండీ ఇక్కడా?' అంటూ శ్రీమతి తక్కెడా రాళ్ళతో ప్రవేశించింది.

'మనం ఎప్పుడో పేపరు ఆపివేశాముగా? ఇవన్నీ ఎక్కడివి?'

'ఒక్కరోజుకీ మానలేదు.'

'ఏమిటీ? రోజూ పేపరొస్తోందా?'

'ఏక్టేవంలా.'

'అయితే నాకు కనిపించడం లేదేమి?' కొంచెం విసుగ్గా అన్నాను.

'అయ్యోరామ! మీకసలు మీరే పేపరు ముట్టనని శపథం చేస్తిరిగదా? అర్ధాంగిని గనుక మీ ఆశయం నిర్విఘ్నంగా సాగేట్టు చెయ్యడం నా కర్తవ్యం'

'మరి పేపరెందుకు? దండుగా?'


'ఏం మనుషులండీ మీరు. చదివినా చదవకపోయినా పేపర్ తెప్పించుకోవడం స్టేటస్‌కి చిహ్నం. అదీ గాక ఎదురింటి లలిత రెండు పేపర్లు తెప్పిస్తోంది పెద్ద చదివేసే దానిలాగా! మనమేనా అంత చేతగాని వాళ్ళం?'

నేను బిక్క చచ్చిపోయాను.

అఫ్టరాల్ వుమన్ ఈజ్ ఎ వుమన్.


## ముఖ్యమైన వార్త

[illegible] నెలకు రు. 10 వంతున నెలసరి వాయిదాలలో ప్రఖ్యాతి పొందిన సరిక్రొత్త



1971 మాడల్ వెదర్‌ప్రూఫ్ విల్‌ఫోర్డ్, 4 బ్యాండ్ ట్రాన్సిస్టర్లు కొనండి. బంగారు వన్నె కాబినెట్‌లో కలర్ లైటు బిగింపబడినది. ఏండ్లు హామీ. ధర రు. 260/—లకే తగ్గించబడినది. కొనుగోలుదారు తమ పూర్తి పేరు సరియైన అడ్రసు ఇంగ్లీషులోనే వ్రాయవలెను. పార్శిల్ ద్వారా పంపబడును.

WIRELESS CORPORATION, (WAPM) Gandhi Nagar, Delhi-31.

క్రొత్త ఉత్సాహంతో వెంటనే ఫలితాలు పొంది మీ జీవితం విజయవంతం చేసికోండి



## జీవన స్పెషల్

(అపూర్వమైన ఆయుర్వేద ఔషధం)

యువకులారా! మీ ఆరోగ్యము, బలము పోయినందనుకొని బలహీనంగా వుండవద్దు! ఆకలి సక్రమంగా లేదా? వయస్సు పదున్నా వయస్సు తిరిగినట్లు రక్తం లేనట్లు భావిస్తున్నారా? అయితే వెంటనే "జీవన స్పెషల్" సేవించండి. అందులో మీకు కావలసినదంతా గలదు. ముఖ్యంగా ఆరోగ్యం కోలుపోయిన యువకులు తిరిగి ఆరోగ్యము, శక్తి, పటుత్వము పొందుటకు సహాయపడును. ఆలస్యం చేయవద్దు, ప్రకటనలు చూసి మోసపోవద్దు. అనుభవంద్వారా పరీక్షించి లాభం పొందండి ప్రసవానంతర్వాల స్త్రీలకు ఉపయోగమైనది. **ముఖ్యగమనిక:** మీరు ఆరోగ్యం శక్తి పొందిన తరువాత "జీవన స్పెషల్" పుచ్చుకోవడం మానెయ్యండి. **యువకుల ముఖ్యగమనికకు:** ఆరోగ్యంగా, బలంగా వుండే యువకులు దీనిని పుచ్చుకొనరాదు. జాసవంతో ఇవు లేక నేతిపాలు పుచ్చుకోండి. గుడు, వాడవద్దు.

| | |
|---|---|
| జీవన స్పెషల్ 450 గ్రాములు రు. 10/— | కోరినవారికి లిటరేచర్ ఉచితము. |
| అమృత లేపనం 25 మిల్లి. రు. 10/— | షరతులు: ఆర్డరుతో సగం ఖరీదు పంపాలి. |
| పైపూతకు మాత్రం | ఉత్తరప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో మాత్రమే. |

Orders to: Jeevamritham Oushada Sala, Kozhikode-1 (S. India)
Phone - 2419 Res: 2345
Chief Physician: Dr. K. N. RAMDAS, "Vaidya Vibooshanam"
(Class-A, Regd. Medical Practitioner)